విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 27, జూలై 2023

జేపీ వెంచర్ పేరుతో ఇసుక అక్రమ రవాణా

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : జెపి వెంచర్ పేరుతో కోట్ల విలువ చేసే వేల క్యూబిక్ మీటర్లు ఇసుకను బెంగళూరుకు తరలించినది ఎవరో నిరూపిస్తామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ అన్నారు. కంబదూరు మండలం కర్తనపర్తి వద్ద పెన్నా నదిలో ఇసుక మాఫియా రైతులను బెదిరించి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని దీన్ని అడ్డుకుంటామన్నారు.గురువారం చలో కర్తనపర్తికి పిలుపు ఇస్తున్నామన్నారు.ఆయన మాట్లాడుతూ కంబదూరు మండలం కర్తనపర్తిలో పెన్నా నదిలోకి దిగిన ఇసుక మాఫియా కు మద్దతుగా కొందరు రౌడీ షీటర్లు దమ్ముంటే అడ్డుకోండి మాకు పోలీసుల మద్దతు ఉంది అంటూ సవాల్ చేయడం దుర్మార్గమన్నారు. రైతు సోదరులు సంయమనం పాటించాలని ఆయన కోరారు. సెబ్ అధికారులు ఇసుక అక్రమ రవాణా ను అడ్డుకోకపోతే చలో కర్తనపర్తి కి వెళ్తామన్నారు. జెపి వెంచర్ కు పర్మిషన్ ఉన్నది అంటూ సెబ్ అధికారులు అబద్ధాలు ప్రచారం చేస్తారా అంటూ మండిపడ్డారు.. అసలు జిల్లాలో జేపీ వెంచర్ ఎక్కడుంది ఆన్లైన్లో జేపీ వెంచర్ బెంగుళూరులో చూపిస్తున్నది. అసలు వెంచర్ కి రీచ్ లేకుండా ఎలా పర్మిషన్ ఇస్తారు అని నిలదీశారు. సాధారణ పౌరులు ఇంటి నిర్మాణానికి బండి ఇసుక తీసుకుని వెళితే కేసులు పెట్టే మీరు గత ఎనిమిది రోజులుగా పెన్నాలో జెసిబి లు పెట్టి వేల క్యూబిక్ మీటర్లు అక్రమంగా ఇసుకను తరలిస్తుంటే పట్టించుకోరా అంటూ మండిపడ్డారు. అసలు వెంచర్ కు ఎలా పరిమిషన్ ఇస్తారు అని నిలదీశారు..జెపి వెంచర్ పేరుతో బెంగళూరుకు మా పెన్నా లోని ఇసుక దోస్తున్నది ఎవరో నిరూపిస్తాము అన్నారు. ఇసుక మాఫియా కి అండుగా రౌడీ షీటర్లు వస్తారో, పోలీసులు వస్తారో, మంత్రిగారు వస్తారో వారి అనుచరులు వస్తారో రేపు ఉద్యమంలో తేలుస్తామన్నారు. బెంగళూరులో జేపీ వెంచర్ ఎవరిదో అందరికీ తెలుసు ..రేపు పెన్నా పరివాహక ప్రాంత రైతులతో కలిసి చలో కర్తనపర్తి కార్యక్రమాన్ని రైతు సోదరులు విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాను అన్నారు.

పీవీకేకే ఐటీలో ప్రాంగణ నియామకాలు

విశాలాంధ్ర - జెఎన్‌టియుఏ : పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో 28న టెక్ మహీంద్రా కంపెనీ ట్రైనీ అసోసియేట్ ఉద్యోగాలకు ప్రాంగణ నియామకాలు చేపడుతున్నట్లు కళాశాలలో ప్రిన్సిపల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2021,2022, 2023 వ సంవత్సరాలలో ఏదేని డిగ్రీ లేదా ఏదైనా విభాగం లో బీటెక్ అయినా పూర్తి చేసి ఉండాలని, హెచ్ ఆర్ ఇంటర్వ్యూ , టెక్నికల్ ఇంటర్వ్యూ ద్వారా నియామకాలు చేపడతారని, ఎంపికైన వారిని ట్రైనీ అసోసియేట్‌గా నియమిస్తారని, వీరికి వార్షిక వేతనం 2.4 లక్షల నుండి 3లక్షల వరకూ ఉంటుం దని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాల నియామకలకు హాజరు కావాలన్నారు.

మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-గుంతకల్లు : మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై ఏఐటీయుసి రాష్ట్ర పిలుపుమేరకు బుధవారం మున్సిపల్ కమిషనర్‌కి ఐటిసి నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. సీపీఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పట్టించుకునే నాథుడు లేదని విమర్శించారు. ఉదాహ రణకు గుంతకల్లు పట్టణంలో పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు కళ్ళకు కట్టినట్టు కనబడుతున్న ప్రభుత్వంపట్టించుకోవడం లేదని అన్నారు. పని ఒత్తిడి చేయడమే తప్ప పారిశుధ్య కార్మికుల డిమాండ్లను పట్టించుకోవడం లేదని విమర్శించారు. పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్ధ కార్మిక సంఘం కార్యదర్శి జె.నరసయ్య, మున్సిపల్ పారిశుద్ధ్య నాయకులునాగరాజు, ఆంథోనీ, రమేష్, చిన్నా,రామాంజనమ్మ,కార్తీక్,మాధవి పాల్గొన్నారు.

జేఈఈ పరీక్షలో ఓటిపిఆర్ విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర - జెఎన్‌టియుఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల ఓటిపిఆర్ఐ నైపర్ జేఈఈ 2023 పరీక్షలు అత్యుత్తమ ర్యాంకులతో విజయ భేరి మోగించి. విజయ ఫలాలను సాధించారని డైరెక్టర్ ఆచార్య బి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. పరీక్ష ఫలితాలలో కె.ప్రత్యూష 249, జి. శివ శంకర్ 795, కె.జోషిత 890,జి. లింగేశ్వర్ 1600, జి సుకన్య 2300, యన్. బ్లెస్స్ 2997, ఎస్ శిరీష 3283 ర్యాంకులను కైవసం చేసుకున్నారు. అఖిల భారత స్థాయిలో విశ్వవిద్యాలయ ప్రగతికి నాంది పలికారు. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభను చాటడం పట్ల విద్యార్థులకు డైరెక్టర్ మిఠాయిలను పంచారు. విజేతలను అధ్యాపక బృందం, స్నేహితులు అభినందనలు తెలిపారు.

కళ్యాణదుర్గం శివారులో చిరుతల హల్చల్

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని శివారు కొండ ప్రాంతంలో చిరుతలు హల్చల్ చేశాయి. బుధవారం ఉదయం కొండ ప్రాంతంలోకి వెళ్లిన మేకల కాపరులు పశువుల కాపరులకు రెండు చిరుతలు వేరువేరు చోట్ల కనిపించడంతో భయాందోళనలకు గురయ్యారు.వారి సెల్ఫోన్లో చిరుతలను బంధించి సోషల్ మీడియాకు పంపారు. కళ్యాణదుర్గం శివార్లలో గోశాలకు సమీపంలో కొండ ప్రాంతానికి చిరుతలు వచ్చి చేరాయని స్థానికులు అంటు న్నారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి వాటి నుంచి మాకు ప్రాణ రక్షణ కల్పించాలని గోశాల నిర్వాహకులు కోరుకుంటున్నారు. గూబనపల్లి అటవీ ప్రాంతంలోకి వెళ్లిన మేకల కాపరులకు చిరుత కనిపించడంతో దాన్ని కూడా సెల్ఫోన్లో బంధించారు. ఇది నిజమా కాదా అని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వాట్సప్ గ్రూపుల్లో సమాచారాన్ని చేరవేయడంతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. అటవీ శాఖ అధికారులు నిర్ధారించుకుని గ్రామస్తులకు భరోసా ఇవ్వాలని కోరుకుంటున్నారు.

మండల రిసోర్స్ కో-ఆర్డినేటర్‌గా పోసా మల్లికార్జున

విశాలాంధ్ర-యాడికి : జిల్లా కలెక్టర్ గౌతమి ఆదేశాల మేరకు మండల రిసోర్స్ కో-ఆర్డినేటర్ గా మండల కేంద్రానికి చెందిన పోసా మల్లికార్జున నియమితులు అయినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. కాగా సంబంధిత జాయినింగ్ రిపోర్ట్ ను ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో లక్ష్మీనారాయణకు, మల్లికార్జున అందజేశారు. దీంతో మండల రిసోర్స్ కో-ఆర్డినేటర్ గా మల్లికార్జున ను విధుల్లో చేర్చుకున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

కళాశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - రాయదుర్గ : కళాశాల అభివృద్ధి కొరకు ఆర్థిక సాయం బుధవారం రాయదుర్గం తాలూకా బీసీ, ఈడిగ సంఘం అధ్యక్షుడు అశోక్ కుమార్ గౌడ్ పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ అభివృద్ధి కొరకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌తో సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ అధ్యాపకులతో కలిసి కళాశాల అభివృద్ధి గురించి చర్చించారు. కళాశాల మొత్తాన్ని వీక్షించి విద్యార్థులతో కలిసి వారి యోగక్షేమాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుల అభివృద్ధికి తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ ఈడిగ సంఘం అధ్యక్షులు అశోక్ గౌడ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, రాయదుర్గం మండలం బీసీ సంఘం అధ్యక్షులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వీరశేఖర్, ఆనంద్, తిప్పే స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: స్థానిక కమలపాడు రోడ్డు లో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో లక్ష్మీ ప్రియా థియేటర్లో ఆపరేటర్ గా పనిచేస్తున్న నన్నెసాహెబ్ భార్య మహబూబ్ బి వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు గౌస్ పీర్ బుధవారం ఆగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆగాపే ట్రస్ట్ వ్యవస్థాపకులు బత్తుల ప్రసాద్ తెలిపారు ,ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వారందరూ గౌస్ పీర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

రూమ్ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - శింగనమల : మండల కేంద్రంలో వెలసిన కొండమీద రాయుడు ముడుపు రూమ్ నిర్మాణానికి పదివేల రూపాయలు విరాళంగా అందించిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు. శింగనమల గ్రామంలో పురాతనమైన కొండమీద రాయుడు పీర్లమకాణం ముడుపు గది పూర్తిగా శిథిలావస్థలో ఉన్నందున నిర్మానానికి తనవంతుగా పదివేల రూపాయలు విరాళం అందజేశారు. దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి యం.ఆదినారాయణ, బిసి సెల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి బండి పరుశురాం, కాయల సురేష్ యాదవ్, రంగస్వామి, బాబావలి,రఫీ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ సంఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - గుంతకల్లు : మణిపూర్‌లో జరుగుతున్న అవమానవీయ సంఘటనలు, మారణహోమాన్ని ఆపి, శాంతిని నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు.బుధవారం పట్టణంలోని బీరప్ప గుడి సర్కిల్ నుంచి గాంధీ సర్కిల్ వరకు నిరసన ర్యాలీగా వెళ్లి అనంతరం అంబేద్కర్ కి నివాళులర్పించారు. సభ జగ్గలి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కె నాయుడు మాట్లాడుతూ... మణిపూర్‌లో జరిగిన సంఘటన దేశానికే సిగ్గుచేటుగా ఉందన్నారు. ఇద్దరు మహిళల్ని నగంగా ఊరేగించి అత్యాచారం, హత్య చేయడం దుర్మార్గంగా ఉందన్నారు. మణిపూర్‌లో ఇంత మారణకాండ జరుగుతున్నా ప్రధాని నరేంద్రమోదీ మౌనం వహించడం సిగ్గుచేటన్నారు. మే 4న ఘటన జరిగితే ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాలేదన్నారు. ఈ వీడియోలు రెండు నెలల తరువాత సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగులోకి వచ్చాయన్నారు. మణిపూర్ ఘటనపై సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించిన తరువాత ప్రధాని నామమాత్రపు విచారం వ్యక్తం చేశారన్నారు. దేశానికి రక్షణగా పని చేసిన సైనికుడి కుటుంబానికే అక్కడ రక్షణ లేకుండా పోయిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడి భార్యను ఇంటితో సహా దహనం చేశారంటే అక్కడి పరిస్థితులు ఏమిటో అర్థం చేసుకోవచ్చన్నారు. దేశంలో ఇలాంటి మారణకాండ జరిగినా నియంత్రించలేని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి అధికారంలో ఉండేందుకు అర్హత లేదన్నారు. రాబోయే రోజుల్లో మణిపూర్ మారణకాండ దేశమంతా అంటుకునే ప్రమాదం ఉందన్నారు. దీనిపై ప్రజలందరూ అప్రమత్తం కావాలన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. విద్వేషాలు లేని సమాజం, హింస లేని సమాజం నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కోరారు.ప్రజా సం ఘాల నాయకులు,కార్యదర్శి చౌక్కా సునీల్,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయ కులు హరి ప్రసాద్,సంచార జాతుల సంఘం రాష్ట్ర నాయకులు వై.శ్రీని వాసులు, మహిళా విభాగం నాయకురాలు ఇందిరమ్మ, పాస్టర్ డానియల్ , జ్యోతి రావు, మాలిక్ స్వామి, రాయలసీమ ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ నాయకులు మహేంద్ర,ఎమ్మార్పీఎస్ నాయకులు భీమలింగ, కసాపురం వెంకటేష్, ఆర్డీఎస్ నాయకులు రామాంజనేయులు ,అడ్వకేట్ కోరి చంద్ర శేఖర్,రైతు సంఘం నాయకులు దాసు శ్రీనివాసులు ,సిఐటియు నాయకులు కసాపురం రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రమేష్,సంచార జాతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రాక్షల కుల్లాయప్ప,పట్టణ నాయకులువెంకీ,విద్యార్థులుపట్టణపౌరులస్పందననాయకులు పాల్గొన్నారు.

తాడిపత్రి : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్లో సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి టి. రంగయ్య పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో మణిపూర్‌లో మహిళలపై జరిగిన సంఘటనకు నిరసన తెలిపారు. మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ పాలనలో దేశవ్యాప్తంగా మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అకృత్యాలు, అధికమయ్యాయన్నారు. మణిపూర్ రాష్ట్రంలో గత రెండు నెలలుగా ప్రధాన జాతుల మధ్య వైషమ్యాలు పెరిగి దారుణ మారణకాండ కొనసాగుతోందన్నారు.ఈ అల్లర్లలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 150 మంది మరణించారని చెప్పు చున్నారని, అనధికారికంగా 500 మందికి పైగానే ప్రాణాలు కోల్పోయార న్నారు. ఈ అల్లర్లలో మహిళపై దాడులు అత్యాచారాలు ఎక్కువయ్యాయన్నారు. గత పది రోజుల క్రితం ఇద్దరు గిరిజన స్త్రీలను ఈ అల్లరి మూకలు బహిరంగంగా వివస్త్రను చేసి నగ్నంగా ఊరేగించారన్నారు. కావున ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మోనం వీడి మణిపూర్ లో మహిళలను వివస్త్రను చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఐ డిమాండ్ చేస్తోందన్నారు. సిపిఐ మండల కార్యదర్శి నాగరంగయ్య, రత్నమయ్య, సంజన్న,నాయక్, నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

కూదేరు : మణిపూర్‌లో జరిగిన సంఘటనకు నిరసనగా మంగళవారం

రాత్రి కూదేరు విఘ్నేశ్వర కాలనీలో నిందితులను కఠినంగా శిక్షించాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్ మాట్లాడుతూ మహిళలపై దాడులు రోజురోజుకు అధికమవుతున్నాయన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధుల గుర్తింపు పై సమీక్ష

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం లో కుష్టు వ్యాధి విభాగం జిల్లా అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ తన సిబ్బందితో నెలవారి సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గత నెల 16 తేదీ నుండి ఈ నెల 26 వరకు జిల్లా వ్యాప్తంగా జరిగిన "కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు కార్యక్రమం ". "లెప్రసి కేసు డిటెక్షన్ క్యాంపైన్. "లో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల.పట్టణ ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఆశాలు, ఎయన్‌యంలు ఇంటింటి సర్వే నిర్వ హించడం వల్ల 4283 మంది అనుమానిత కేసులు గుర్తించగ వీరిని డాక్టర్స్, లెప్రసి సిబ్బంది ప్రరీక్షలు జరపగా అందులో 73మందికి లెప్రసి సోకినట్లు గుర్తించడం జరిగిందని అన్నారు. వీరికి వెంటనే బహుళ ఔషధ చికిత్స అందించడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక దశలోనే కుష్టు సోకినా వారిని గుర్తించి చికిత్స అందించడం వలన అంగవైకల్యం నివారించవచ్చని , అలాగే కుష్టు వ్యాధి వ్యాప్తి ని అరికట్ట వచ్చని తెలిపారు. కుష్టు వ్యాధికి ప్రజలు భయపడవలసిన అవసరం లేదని 6 నెలలు, సంవత్సర కాలం మందులతో ఏ దశలో నైనా కుష్టు వ్యాధి పూర్తిగా నయమవుతుందని తెలిపారు. డా .అన్వర్ భాషా , పారామెడికల్ అధికారి నాగన్న, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, డిప్యూటీ పారామెడికల్ అధికారి సూర్యప్రకాష్. ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సైన్స్ గ్రూపులపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు నిరాశ

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూపులు లేక చదువులు మానేస్తున్న విద్యార్థులకు ఉపశమనం కలగాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూపులు ప్రవేశపెట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్య ప్రకాష్, ప్రభుత్వ విద్యాసాల ఆధార ఆలూరు సాంబశివరెడ్డికి వినతి పత్రాన్ని సమర్పి ంచారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ శింగనమల మండల కేంద్రంలో జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపిసి గ్రూపులతో పాటు ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయాలని, సి ఈ సి, హెచ్ ఈసీ గ్రూపులు మాత్రమే ఉన్నాయని, వాటితోపాటు అదనంగా ఎంపీసీ, బైపీసీ గ్రూపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సైన్స్ గ్రూపులు లేక మండలం చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు జిల్లా కేంద్రానికి వెళ్లి చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది నిరుపేదకుటుంబాల విద్యార్థులు కుటుంబంలో ఆర్థిక ఇబ్బందుల వల్ల దూరప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక అర్థాంతరంగా ఆగిపోతోందన్నారు. ప్రతి విద్యార్థి చదువుకునే విధంగా దగ్గర్లో ఉన్నటువంటి జూనియర్ కళాశాలలో ఎంపీసీ బైపీసీ గ్రూపులు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు వెంటనే పాఠ్య పుస్తకాలు అందించి కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాబా ఫక్రుద్దీన్, వర్ధన్ ,ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతంతో గొర్రెల మృతి

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం : విద్యుత్ ఘాతంతో నాలుగు గొర్రెల మృతి చెందిన ఘటన మండల పరిధిలోని పాల వెంకటాపురం గ్రామంలో చోటుచేసుకుంది. బుధవారం రోజువారి మేతకు గొర్రెల కాపరి తిమ్మరాజు గ్రామ సమీపాన గొర్రెలను మేత కోసం వెళ్లగా సమీపంలోని విద్యుత్ స్తంభానికి నాలుగు గొర్రెలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయని ఆవేదన వ్యక్తం చేశాడు. కుటుంబ పోషణ కోసం అప్పుచేసి గొర్రెలను తెచ్చుకున్నానని ఇలా జరగడం నా దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ స్పందించి ఆదుకోవాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం వెంకటాంపల్లి పెద్ద తండా గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో తీవ్రంగా గాయపడిన మహిళలను ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి పరామర్శిం చారు. ప్రమాద విషయం తెలుసుకున్న విశ్వేశ్వర్ రెడ్డి బుధవారం కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామవత్ సరోజమ్మ, మాధవిలను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ నరేంద్రరెడ్డిని కోరారు.బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గాయపడిన వారికి న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు. పరామర్శించిన వారిలో యువనేత ప్రణయ్ రెడ్డి పాల్గొన్నారు.

ఓటరు జాబితా సర్వే పక్కాగా జరగాలి

విశాలాంధ్ర-రాప్తాడు : గ్రామాల్లో జరుగుతున్న ఓటర్ జాబితా సర్వే ఇటువంటి తారతమ్యాలు లేకుండా పక్కాగా నిర్వహించాలని తహశీల్దార్ లక్ష్మీనరసింహ సూచించారు. ప్రసన్నాయపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటా సర్వేపై బుధవారం బిఎల్ఓలతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగించడం, చేర్పే ప్రక్రియ జాగ్రత్తగా చేయాలన్నారు. ఓటర్ల జాబితా నిష్పత్తి, జెండర్ నిష్పత్తి ఖచ్చితంగా ఉండేలా చూడాలని, ఎక్కడైనా ఎక్కువ లేదా తక్కువ ఉంటే అందుకుగల కారణాలను సహేతు ంగా వివరించేలా సిద్ధంగా ఉండాలన్నారు. డెత్, షిఫ్టింగ్, ఓటర్లకు నోటీసులు జారీచేసి తొలగించాలన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన బూతు ఏజెంట్లను కచ్చితంగా ఉండేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈడీటీ విజయ్ కుమార్, పంచాయతీకార్యదర్శిపెద్ద శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం వై.రాంపురం సచివాలయాన్ని బుధవారం జిల్లా ఎస్పీ శ్రీనివాసు లు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాల న్నారు. గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కల్పించేలా ఎవరైనా ప్రవర్తిస్తే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం వెంటనే ఇవ్వాలన్నారు.ముఖ్యంగా గ్రామాలలో యువత సెల్ఫోన్ మాయలో పడి జీవితాన్ని నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకునేలా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు.ముఖ్యంగా మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టాలపై అవగాహన కల్పించాలని గ్రామాలలో ఎవరైనా అకతాయిలు మహిళలు, బాలికలు పట్ల అమర్యాదగా అనుచితంగా ప్రవర్తించిన వారిపై చట్టపరంగా శిక్షలు తప్పవని హెచ్చరించారు.గుంతకల్ డిఎస్పి నర్సింగప్ప,ఉరవకొండ అర్బన్,రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు హరినాథ్,శేఖర్,సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశం ఎంపీపీ యోగేశ్వరి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎంపీడీవో నిర్మల కుమారి, తాహసిల్దార్ ఈశ్వరమ్మ, సిడిపిఓ ఉమా శంకరమ్మ, వైస్ ఎంపీపీలు విజయ, నరసింహులు, హాజరయ్యారు. ఈ సమావేశానికి ప్రభుత్వ అధికారులు అందరూ హాజరైనా ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు నలుగురు, సర్పంచులు నలుగురు మాత్రమే హాజరయ్యారు. మిగతా ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. కారణం ప్రజా ప్రతినిధులు ఆయా పంచాయతీలలో నిధులు లేక అభివృద్ధి కార్యక్రమాలు చేయలేని దుస్థితిలో సమావేశాలకు హాజరుకాలేదని తెలిసింది. సర్వసభ్య సమావేశంలో అధికారులు వారి వారి శాఖలకు చెందిన ప్రగతి నివేదికలు చదివి సమావేశం ముగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యారంగ నిర్లక్ష్యం పై సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తాం

విశాలాంధ్ర - జెఎన్టియుఏ : విద్యారంగ నిర్లక్ష్యంపై సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వి. జాన్సన్ బాబు, జిల్లా కార్యదర్శి జి.చిరంజీవులు పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నీలం సంజీవరెడ్డి భవనంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యారంగంలో ప్రభుత్వ మొండి వైఖరి పై పాత్రికేయ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మెస్ చార్జీలు, గురుకుల పాఠశాలలో ఖాళీగా టీచర్, వార్డెన్ పోస్టులు భర్తీ, కాస్మోటిక్ చార్జీలు, అదనపు తరగతులు, జూనియర్ పాఠశాలలో మౌలిక సదుపాయాల, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా నియంత్రణ హక్కు చట్టం అమలు, సెంట్రల్ యూనివర్సిటీకి నిధులు కేటాయింపు, జీవో నెంబర్ 72వ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నగర కార్యదర్శి ఉమా మహేష్, జగదీష్, ప్రకాష్ మహేష్ ,రాజు, భగవాన్ పాల్గొన్నారు.

వీడని తుఫాను..కురుస్తున్న వర్షాలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : తుఫాన దెబ్బకు రైతులకు కన్నీళ్లే మిగిలుస్తున్నాయి. వర్షాలు కురుస్తుండడంతో పంటలు దెబ్బతిన్నాయి వేరుశనగ,పత్తి,మిరప, మొక్కజొన్న పంటలు నీటిపాలు కావడంతో రైతులు భారీగా నష్టపోయారు. తుపాన్ ఐదు రోజులుగా బొమ్మనహాల్ మండలంలో కల్లోలం సృష్టిస్తోంది. దీని ప్రభావంతో గ్రామాల్లో సాగు అయిన పంటలకు భారీ ప్రమాదం ఏర్పడింది. మండలంలోని దేవగిరి, నేమకల్లు, కురువల్లి, చంద్రగిరి, సిద్ధరాంపురం తదితర గ్రామాలలో మొక్కజొన్న ,మిరప, పత్తి, వేరుశెనగ తదితర పంటలను వ్యవసాయ బోర్లు కింద సాగు చేశారు. ఐదు, ఆరు రోజులుగా తుఫాన్ వర్షాల వల్ల పంటలకు తీవ్ర ప్రభావంతో ఏర్పడింది. మండలంలోని దేవగిరి గ్రామంలో ఆంజనేయులు అనే రైతు 6.50 ఎకరాలలో వేరుశనగ పంటను సాగు చేశాడు. తుఫాను వర్షం కురవడంతో భూమిలో ఉన్న వేరుశనగ పంట మొలకలు వస్తాయనితో శని,ఆదివారాలు పంటను కూలీలతో పీకించాడు ఈ తుఫాను విడకపోవడం వల్ల బయట ఉన్న వేరుశనగ కాయలు ఈ తుఫాను ప్రభావంతో మొలకలు వచ్చే అవకాశం ఉందని దీనివల్ల నష్టం ప్రభా వం ఎక్కువగా ఉంటుందని ఆంజనేయులు అనే రైతు వాపోయాడు ఇప్పటికే వేరుశనగ పంటకు ఎకరాకు రూ.50వేలకు పైగా పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. మిర్చిపంట పొలాలు జోమెక్కడంతో తెగుళ్ల విజృంభించే అవకాశాలు ఉన్నాయని రైతులు వాపోయారు.పిల్లల చదువులు, పెళ్లిళ్లు, అనారోగ్య సమస్యల కోసం దాచుకున్న డబ్బును పెట్టుబడిగా పెట్టి కొండంత ఆశతో పంటలను సాగు చేస్తే చేతికొచ్చే దశలో నాశనమయ్యాయి. పెట్టుబడి దక్కకపోగా అప్పులే మిగులుతున్నాయని వాపోతున్నారు.

ఆస్పత్రి అదనపు భవనాలు ప్రారంభం

విశాలాంధ్ర -శింగనమల : మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో నాడు-నేడు కింద రూ.2.62 కోట్లతో అదనపు భవనాలను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి ప్రారంభించారు. ఆస్పత్రికి వచ్చే రోగుల బంధువులకు భోజన వసతి గది, అంబులెన్స్ గ్యారేజ్, బయో మెడికల్, వంట గదులను నిర్మించారు. వీటితో ఆధునికమైన వసతులతో కూడిన బ్లడ్ టెస్ట్ ,బ్లడ్ టెస్ట్ స్టోర్ గదులు, ల్యాబ్,ఎక్స్రే గది,ఈసీజీ,అల్ట్రా,ఓ.టి,ఇంజక్షన్‌డ్రెస్సింగ్,డ్యూటీ డాక్టర్స్, క్యాజువాలిటీగదులను నిర్మించారు.జిల్లా పరిషత్ ప్రభుత్వఉన్నత పాఠశాలలో ఆలూరు సాంబ శివారెడ్డి మొక్కలు నాటారుఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ వైద్యం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక మౌలిక సదుపాయాలుకల్పిస్తున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 27, జూలై 2023

బాలిక ఆచూకీ లభ్యం...తల్లిదండ్రులకు అప్పగింత

విశాలాంధ్ర-కొత్తచెరువు : పుట్టపర్తి మండలం కంబాలపర్తి గ్రామానికి చెందిన శ్రీనివాసులు కుమార్తె ప్రియదర్శిని ఈ నేల 19 తేది నుండి కనబడలేదు అని పోలీస్ స్టేషన్లో తండ్రి ఫిరియాదు చేసాడు. ఈ అమ్మాయి అనంతపురంలోని వివేకా నంద జూనియర్ కాలేజి నందు ప్రథమ సంవత్సరం చేదువు తున్నందున అనంతపురం వెళ్లేందుకు కొత్తచెరువు బస్టాండుకు చేరుకున్నారు. బాలిక తండ్రి బుక్ స్టాల్ వద్దకు వెళ్లడంతో తిరిగి వచ్చేలోపు బాలిక కనిపించకుండా పోయింది. అందువల్ల తప్పిపోయిన అమ్మాయి ఆచూకీ యట్ట కేలకు బాలికా ఆచూకీ కనుగొని యస్. ఐ.లింగన్న తన పోలీసులు బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు.

ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం : రజకుల సమస్యల పరిష్కారం కొరకు ఆగస్ట్ 13 ఆదివారం ఉదయం 11 గంటలకు పుట్టపర్తిలోని శ్రీసాయి ఆరామంలో నిర్వహించబడే, ఏపీ రాష్ట్ర రజక సంఘం ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి టి. ఆంజనేయులు,రాష్ట్ర ఉపాధ్య క్షులు బాపన పల్లి శివప్ప, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు పి.కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జరగబోవు మహాసభను వేదికగా చేసుకొని, ఉద్యమ కార్యచరణ రూపొందించినట్లు వారు తెలిపారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, 50 సంవత్సరాలు నిండిన రజకులకు పెన్షన్ ఇవ్వాలని, పట్టణ ప్రాంతంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు, రజక కమ్యూనిటీ హాల్ను కూడా నిర్మించాలని వారు తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో ప్రతి రజక కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇవ్వాలని, రజకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, దోబీగాట్లకు, లాండ్రీ షాపులకు ఉచిత కరెంటును ఇవ్వాలని తెలిపారు. రజకులపై జరుగుతున్న దాడులను పూర్తిగా నివారించాలని, అందుకోసమే రజకులను ఎస్సీ జాబితాలో చేరిస్తే, మాకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ అమలవుతుందని తెలిపారు. స్వాతంత్రం వచ్చి 76సంవ త్సరాలు గడిచినప్పటికీ రజకులకు న్యాయం జరగటం లేదని తెలిపారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని సంవత్సరాల తరబడి ఉద్యమాలు చేస్తున్న, ప్రభుత్వాలు స్పందించకపోవడం దారుణం అన్నారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉండగా అందులో 17 రాష్ట్రాలు ఎస్సీలుగా ఉన్నాయన్న విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాలని తెలిపారు. రజకుల బ్రతుకులు మారుస్తామని ప్రభుత్వాలు అనేక జీవోలు విడుదల చేసిన అవి అమలుకు నోచుకోలేకపోవడం దారుణం అన్నారు.రజక సంఘం నాయకులు రామచంద్ర, జిల్లా కన్వీనర్లు శ్రీనివాసులు, సంఘాల ఆనంద్, ధర్మవరం రజక సంఘం నాయకులు ప్రసాద్,రాధాకృష్ణ,నరేంద్ర,మాల్యవంతం నారాయణ స్వామి, మల్లేనిపల్లి మహేష్, గంగరాజు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

వార్డులో పర్యటించిన మున్సిపల్ వైస్ చైర్మన్

విశాలాంధ్ర - హిందూపురం : గత మూడు నాలుగు రోజుల నుండి పడుచున్న వర్షాలతో వార్డు ప్రజలు ఇబ్బంది పడుతు న్నారని గ్రహించిన వైస్ చైర్మన్ బలరాం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్‌తో, సచివాలయ సిబ్బందితో పాటు వార్డులో గురువారం పర్యటించి, ప్రజల సమస్యలు తెలుసుకొని,ప్రజలు తెలిపిన డ్రైనేజ్ సమస్యలు, త్వరగా పూర్తిచేయాలని అధికారులను తెలియజేశారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సమావేశమయ్యి వార్డు ప్రజలకు డెంగ్యూ, మలేరియా, వ్యాధులు పెరుగుతున్నాయని, ప్రజలందరూ జాగ్రత్త వహించాలని, ప్రజలకు తెలియజేయాలన్నారు.

నేతన్న నేస్తం కార్మికులకు ఒక వరం

విశాలాంధ్ర-ధర్మవరం : నేతన్న నేస్తం కార్మికులకు ఒక వరమని ఒకటో వార్డు కౌన్సిలర్ చెలిమి రామకృష్ణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదవ విడత నేతనులకు నేతన్న నేస్తం పథకం సందర్భంగా 24వేల రూపాయలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోకి నేరుగా జమ చేయడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలబట్టి నిలబెట్టుకున్న ఏకైక దేశ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. తదుపరి వార్డు చేనేత కార్మికులు ముఖ్య మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కౌన్సిలర్ రామకృష్ణమును సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టోర్ డీలర్ భైమూతక రమణా తో పాటు ఆవార్డు చేనేత కార్మికుల లబ్ధిదారులు పాల్గొన్నారు.

భవిత సెంటర్లో విద్యార్థులను చేర్చండి

విశాలాంధ్ర-ధర్మవరం : భవిత సెంటర్లో విద్యార్థులను చేర్పించాలని ఓ ఎస్ సి.. ఐఈడ్. సమగ్ర శిక్ష జెడి.అమరావతి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు పట్టణంలోని ఎర్రగుంటలో గల భవితా సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం అక్కడి కార్యక్రమాలను వివరంగా పరిశీలించి తగు సూచనలను తెలియజేశారు. తదుపరి భవితా సెంటర్ నందు విద్యార్థులకు వారికి అందజేయబడ్డ పరికరాలను, విద్యార్థులకు అందించాల్సిన పరికరాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. సిడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులు ప్రతి ఒక్కరూ పాఠశాలలో చేరాలని బడి బయట ఎవ్వరు కూడా ఉండకూడదని సూచించారు. భవిత సెంటర్లో విద్యార్థుల నడవడిక, ప్రవర్తనలో ఎంతో మార్పు రావడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి ఆనంద్ బాబు, మండల విద్యాశాఖ అధికారి-1. రాజేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఐఈఆర్టి. టీచర్లు పాల్గొన్నారు.

త్వరలో వేరుశనగ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం

విశాలాంధ్ర-ధర్మవరం : మండల పరిధిలోని చిగిచెర్ల రెవెన్యూ పంచాయతీలో గల గరుడ పల్లి లో అతి త్వరలో 11.10 ఎకరాలలో వేరుశెనగ ప్రాసెసింగ్ యూనిట్ను ఏర్పాటు చేయనున్నట్లు ఉద్యాన అధికారిని అమరేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా వారు బుధవారం మాట్లాడుతూ గరుడం పల్లి గ్రామంలో వేరుశనగ ప్రాసెసింగ్ యూనిట్‌ను మంగళవారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చొరువు వల్ల ఇది రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. 75కోట్ల వ్యయంతో ఈ పనులు మరో రెండు నెలల్లో ప్రారంభమవుతాయని, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ కింద ప్రభుత్వం ద్వారా అనుమతి కావడం జరిగిందన్నారు.

దోమ కాటు ఆరోగ్యానికి చేటు

విశాలాంధ్ర - పరిగి : దోమకాటు ఆరోగ్యానికి హానికరం అని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ స్వరూప రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినిలకు నెలసరి సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రాథమిక వైద్యాధికారి మాట్లాడుతూ దోమకాటు వ్యాధులైన చికెన్ గునియా, మలేరియా, డెంగ్యూ, మెదడు వాపు వ్యాధి మొదలగు వ్యాధులు శోకకుండా పిల్లలందరూ దోమతెరలు వాడాలని,దోమ కాటు నుండి తప్పించుకోవడానికి శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు వాడాలని తెలిపారు. అంతేకాకుండా టైఫాయిడ్ లాంటి జ్వరాల బారిన పడకుండా నీటిని వేడి చేసి తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని భోజనానికి ముందు,మల విసర్జన అనంతరం చేతులను శుభ్రపరచుకోవాల్సిందిగా సూచించారు. సాధారణ జలుబుతో బాధపడుతున్న ముగ్గురు విద్యార్థులకు చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు శ్యామల, షిరిన్, నాగరాజు, శ్రీధర్, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ముదిగుబ్బ : ముదిగుబ్బ మండలం ఇందుకూరు గ్రామానికి చెందిన కేతిరెడ్డి గంగిరెడ్డి (లేట్) కుమారుడుప్రతాప్ రెడ్డి (32) మంగళవారం రాత్రి అనుమానస్పద స్థితిలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముదిగుబ్బ ఎస్సై హేమంత్ కుమార్ తెలిపారు.

వీర మరణం పొందిన సైనికులను స్మరించుకుందాం

విశాలాంధ్ర-ధర్మవరం : వీర మరణం పొందిన సైనికులను స్మరించుకోవలసిన బాధ్యత ప్రజలందరి మీద ఉందని ఆదర్శ సేవా సంఘం- ఆదర్శ పార్కు నిర్వాహకులు, కమిటీ వారు తెలిపారు. పట్టణంలోని పిఆర్టి వీధిలో గల ఆదర్శ పార్కులో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.తొలుత వీర మరణం పొందిన సైనికులకు ప్రగాఢ సంతాపంతో పాటు ఘనంగా నివాళులర్పించారు. సైనిక స్థూపం వద్ద పూలు ఉంచుతూ,అందరూ సెల్యూట్ చేయడం జరిగింది. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ 1999 సంవత్సరంలో పాకిస్తాన్ పై కార్గిల్ యుద్ధంలో విజయం సాధించి 527 మంది వీర మరణం పొందడం జరిగిందన్నారు. ఈ రోజునే అమర జవాన్లకు కార్గిల్ విజయ్ దివాస్ రోజుగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. వీర జవాన్ల మృతి చెందడం బాధాకరమైన దేశం కోసం ప్రాణ త్యాగం చేయడం, మరుపురాని రుణము తీర్చికోలేని విషయమని తెలిపారు. నేడు దేశవ్యాప్తంగా అమరవీరులకు ఘన నివాళులు అర్పించడం దేశభక్తిని చాటుకోవడమేనని తెలిపారు. భరతమాత నుదుటిపై వీర తిలకం దిద్ది, కార్గిల్ యుద్ధంలో శత్రువులు తరిమి కొట్టిన వీర సైనికుల తెగువను, మనమందరం స్మరించుకుంటూ, వారి ఆశయ సాధనాలకు కృషి చేయాలని తెలిపారు. దేశ సమగ్రత, భద్రత కోసం సైనికులు వీర మరణం పొందడం జరిగిం దన్నారు. పాకిస్తాన్ ఆక్రమించుకున్న జమ్మూకాశ్మీ ర్లోని అవుట్ పోస్టులను ఇండియన్ ఆర్మీ విజయ వంతంగా తిరిగి కైవసం చేసుకున్న ఈరోజును కార్గిల్ విజయ్ దివాసుగా జరుపు కుంటున్నా మని, ఈ యుద్ధంలో దేశం కోసం పోరాడుతూ, అసువులు బాసిన భారత అమర జవాన్లకు జోహార్లు అర్పించారు. కృష్ణమూర్తి, చిన్న ప్రకాష్,డి. నాగ భూషణం,దాసంశెట్టి నాగభూషణం, నరేందర్ రెడ్డి, పవన్ కుమార్, జి .నాగార్జున,టీచర్‌వేణుగోపాల్, మాజీ మిలిటరీ సైనికులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సెస్సు సకాలంలో చెల్లించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు : మండల సర్వసభ్య సమావేశం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రంథాలయ అధికారి జయరాం యంపిడిఓనీ సకాలంలో గ్రంథాలయ సెస్సు చెల్లించే విదంగా కార్యదర్శులను ఆదేసించలని కోరారు. కొత్తచెరువు మండల పరిధిలోని పంచాయతీల ద్వారా దాదాపు పది లక్షల రూపాయల బకాయిలు ఉన్నట్లు తెలిపారు. సెస్సు చెల్లించని కారణంగా జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయ సిబ్బంది జీతాలు రాని పరిస్థితి నెలకొందని అన్నారు. గ్రంథాలయ చైర్మన్, కార్యదర్శులు పలుమార్లు పై అధికారులను కలిసి సెస్సు సకాలంలో చెల్లించాలని కోరడం జరిగింది. అయినప్పటికీ సకాలంలో సెస్సు వసూలు కావడం లేదని అన్నారు. యంపిడిఓ శిద్దారెడ్డి ప్రత్యేకంగా కొత్తచెరువు,తలమర్ల,బండ్లపల్లి,బైరాపురం, పోతులకుంట, మీర్జాపురం, కొడ పగానిపల్లి, తిరుమలదేవరపల్లి,నాగిరెడ్డి పల్లి, ఇరగంపల్లి,కేశపురం, మైలసముద్రం, నారేపల్లి, లోచర్ల,లింగారెడ్డి పల్లి, పంచాయితి కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి సకాలంలో గ్రంథాలయ సెస్సు చెల్లించాలని ఆదేశించడం జరిగింది. గ్రంథాలయ చైర్మన్ యం. పి. డి. ఓతో ఫోన్లో మాట్లాడించడం జరిగినది. త్వరలో మీకు రావల్సిన సెస్సు చెల్లిస్తామని యం. పి. డి. ఓ శిద్దారెడ్డి తెలిపారు.

చదువుల తల్లికి సహాయం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండలానికి సంబంధించిన దళిత సమైక్య నాయకులు బుధవారం సింగనమల మండలంలోని నాగలగూడం గ్రామంలో ఇటీవల కదు బీదరాలు పేదింటి విద్యా కుసుమ సాకే భారతి పిహెచ్డి సాధించడం గొప్ప సంకల్పమని, ఆమె యొక్క సంకల్పాం గొప్పది నవ్వుడు సాధించాలనుకున్న లక్ష్యం ఎంత పెద్దదైన చాలా చిన్నదిగా కనబడుతుంది అందుకు ప్రత్యక్ష నిదర్శనం డాక్టర్ సాకే భారతి తను నిరుపేద కుటుంబంలో పుట్టినప్పటికీ తనుకు చదువుల పట్ల ఉన్న మక్కువతో తను రోజు కూలిగా పని చేసుకుంటూ ఒకపక్క తన కుటుంబాన్ని పోషించుకుంటూ తన అనుకున్న లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పంతో ప్రతిరోజు శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ కి 18కిలోమీటర్లు ఆటోలో పోయి తిరిగి ఇంటికి రావడం జరుగుతుంది. తన ప్రొఫెసర్ మరియు గైడ్ అయిన శుభ ఇచ్చిన ప్రోత్సాహంతో ఇటీవల కాలంలో కెమిస్ట్రీలో తన తీసిస్ సబ్మిట్ చేసి డాక్టరేట్ అందుకున్న డాక్టర్ సాకే భారతిని వారి కుటుంబ సభ్యుల్ని సన్మానించడం మా కర్తవ్యంగా భావించి సన్మానం చేసినాము మరియు అందరూ కలిసి ఒక పట్టుచీర 10.000/నగదు అందజేయడం జరిగింది. హై కోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ, రవికుమార్, కొంనాపురం కొల్లాప్ప, సోమందపల్లి సూరి, టెంపో సీనా పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత

విశాలాంధ్ర-పుట్టపర్తి : పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని మొక్కలు నాటడం ద్వారానే రేపటి తరాలకు ఆరోగ్యకరమైన పక్కృతిని అందించగలమని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా వైద్య శాఖ మరియు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాతావరణ మార్పులు. వాటి పరిష్కారాలు సంబంధించిన బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య డి ఎం అండ్ హెచ్ ఓ ఎస్ వి కృష్ణారెడ్డి , డి సి హెచ్ ఓ తిపేంద్ర నాయక్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ మార్పులు మానవుని ఆరోగ్యం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని విస్తృతంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. నేడు వాహన వేగం పెంచుతూ ఇంధన కొరతకి వాతావరణ కాలుష్యానికి కారణమవుతున్నా యన్నారు. కార్బన్ మోనాక్సైడ్ కార్బన్ డయాక్సైడ్ లాంటి విషపూరిత వాయువులు వాతావరణంలో పరిమితికి మించి పెరగడం వలన భూ మండలం వేడెక్కుతుందన్నారు. తద్వారా అడవులు జలవనరులు క్రమేపి తగ్గిపోతున్నాయని ఈ రకంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో సాధించిన పురోగతి కూడా పక్కృతి కాలుష్యానికి కారణం అవుతుందన్నారు. ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటడం సైక్లింగ్ చేయడం ప్లాస్టిక్ కి దూరంగా ఉండటం ఇంతను వాడకాన్ని తగ్గించడం ద్వారా మన వంతు బాధ్యతగా పర్యావరణాన్ని కాపాడుకొందాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వై వి సుబ్బారావు ఆర్డబ్ల్యూఎస్ఎస్ఈ రషీద్, డిపిఓ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి నిరంజన్ రెడ్డి, భూగర్భ జలాల అధికారిరాజశేఖర్ రెడ్డి సంబంధితశాఖఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి



విశాలాంధ్ర బ్యూరో - సత్యసాయి : ముదిగుబ్బ మండలం సంకేపల్లి గాండ్లవారిపల్లి గ్రామాలలో బుధవారం మండల తహసిల్దార్ నాగేంద్ర, ముదిగుబ్బ మండల ఎంపిపి గోద్దుమరి ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు జగనన్న సురక్ష పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొద్దుమరి, ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నియమిత తేదీలలో సచివాలయ పరిధిలో నిర్వహించు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ఒక నియమ నిబంధన ప్రకారం చేస్తున్నారన్నారు. నిర్ణయించిన తేదీ నాటికి నుండి వాలంటీర్ ప్రతి గడపను సందర్శించి ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న 11 రకాలైనటువంటి జనన ధ్రువీకరణ సర్టిఫికెట్, ఇన్ కమ్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, మరణ ధ్రువీకరణ మొదలగు సేవలలో ప్రజలకు అవసరమైన వాటిని నమోదు చేయడం జరుగుతుందన్నారు. వారికి సంబంధించిన పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతున్నదన్నారు. అంతేకాకుండా ఆ సచివాలయం పరిధిలో ప్రజా సమస్యలను తెలుసుకొని వాటికి తగ్గ పరిష్కరాన్ని చూపడమే లక్ష్యంగా అధికారులు, పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, జే సి ఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు మరియు వాలంటీర్లు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తహసిల్దార్ నాగేంద్ర, ,ఈఓఆర్డి ఖాదర్ బాషా, వ్యవసాయ అధికారి నరసింహులు, వైస్ ఎంపీపీ వెంకట కృష్ణారెడ్డి,గాండ్ల వారి పల్లి సర్పంచ్ సూర్యనారాయణ,ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు,సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించండి



విశాలాంధ్ర-కొత్తచెరువు : గ్రామాల్లో ట్రాన్స్ ఫార్మర్ల కొరతవల్ల అధిక లోడింగ్ వల్ల సక్రమంగా సరఫరా కాకపోవడంతో వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నయని రైతులు ఇబ్బందులు పడుతున్నారనీ మండల సర్పంచ్‌లు యంపిటిసిలు తెలిపారు. మండల సర్వసభ్య సమావేశం బుదవారం యంపిడిఓ కార్యలయం నందు వైస్ యం. పి. పి లు సరళా, గంగరాజు అద్యక్షతన నిర్వహించారు. విద్యుత్ ఏ. ఇ. వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్మర్లు తక్కువగా ఉన్నందున లోడింగ్ అధికం అవడంవల్ల లోఓల్టేజ్ సమస్య ఉన్నదని అన్నారు. అదనపు ట్రాన్స్ఫర్మర్లు కోసం ఉన్నతాధికారులకు నివేదిక అందజేసామని తెరలోనే ఈ సమస్య పరిష్కరిస్తామని అన్నారు.మండలానికి వంద విద్యుత్ స్తంభాలు వచ్చాయని గ్రామాల్లో అవసరం ఉన్నచోట వినియోగిస్తామని తెలిపారు. యం. పి. టి. సి. రఫి మాట్లాడుతూ బి. సి. కాలనీ యందు త్రాగునీటి సమస్య ఉన్నదని అందువల్ల ప్రజలు, బి.సి హాస్టల్ విద్యార్థులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు, జడ్. పి. టి. సీ గంగాదేవి మాట్లాడుతూ అధికారులు కార్యాలయాల్లో అందుబాటులో ఉండి సేవలు అందించాలనిఅన్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించలేదనీ ఫిరియాదులు వస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా మేజర్ పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని కోరారు. యం. పి. డి. ఓ. శిద్దారెడ్డి మాట్లాడుతూ మండలంలోనెలకొన్న సమస్యలను త్వరిత గతిన పరిష్కరించి ప్రజలకు ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. పదహైదవ ఆర్థిక సంఘం నిధులు మండలానికి వచ్చాయని గ్రామాల్లో అభివృద్ధి పనులకు వినియోగిస్తామని తెలిపారు.అదేవిధంగా పంచాయితీల్లో వసూలు చేసిన గ్రంథాలయ పన్ను బకాయిలు చెల్లించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతి సర్పంచ్ రాధ, యం. పి. టి సి.సాంబసివారెడ్డి, మండల కన్వీనర్ జగన్ మోహన్ రెడ్డి, తహశీల్దార్ రామాంజనేయరెడ్డి, ఏ. ఓ. నటరాజ్, ఏ. పి. ఓ నాగిరెడ్డి, జే. ఈ లు,లక్ష్మీపతి, నాగరాజు , ఓబులేసు, అంగన్వాడి సూపర్వైజర్ పుప్పలత మండల అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి రావాలి

విశాలాంధ్ర-ధర్మవరం : భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా బుధవారం వారు 37వ వార్డులో ఇంటింటా తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో యొక్క కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం టిడిపి చేపట్టిన కార్యక్రమాల యొక్క ప్రగతి ఎలా ఉంటుందో కూడా తెలియజేశారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరంలో అరాచకాలకు, బెదిరింపులకు, అడ్డుపడాలంటే తప్పనిసరిగా ధర్మవరం నియోజకవర్గంలో టిడిపి అధికారంలోకి రావాలని వారు తెలిపారు. తొలుత కొత్తపేటలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో పరిటాల శ్రీరామ్ స్థానిక నాయకులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. సూపర్ సిక్స్ పేరుతో ఆరు పథకాలను అన్ని వర్గాల కోసం తీసుకువచ్చారని ప్రజలకు వివరించారు. మహిళలు, నిరుద్యోగులను, రైతులను దృష్టిలో ఉంచుకొని ఈ పథకాలను చంద్రబాబు నాయుడు తీసుకురావడం జరిగిందని తప్పనిసరిగా అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలు వైసిపి ప్రభుత్వంతో విసుగు చెందారని, త్వరలో టిడిపికి పట్టం కట్టనున్నారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే,అక్రమ కేసులను బనాయించడమే కాకుండా, సంక్షేమ పథకాలు కూడా తొలగించడం ఎంతవరకు సమంజసమని వారు తెలిపారు. టిడిపి నాయకులు పని కుమార్, పురుషోత్తం గౌడ్, కమతం కాటమయ్య, ఓం ప్రకాష్, కొత్తపేట ఆది, వాసుదేవ్, అమర్, బిల్లే రామకృష్ణ, ఇజ్రాయిల్, అంబటి సనత్, కృష్ణాపురం జమీర్ అహ్మద్, మారుతి స్వామి పాల్గొన్నారు.

ఓటర్ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-ధర్మవరం : ఓటర్ల సర్వేలు నియమ నిబంధనలు ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్, చంద్రబాబు నగర్, శాంతినగర్ లో నిర్వహిస్తున్న సర్వే ఓటర్ల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వయంగా కమిషనరే ఇంటిట తిరుగుతూ ఇంటిలో ఎంతమంది ఓటర్లు ఉన్నారు? వేరేచోట ఉన్నారా? మృతి చెందారా? ఇల్లు మార్చారా? అన్న విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు బిఎల్ఓ, బిఎల్ ఏలు 35-40 ఓటర్లను టార్గెట్ గా సర్వే చేయాలని తెలిపారు. ఎక్కడ ఎటువంటి అవకతవకలకు తావు ఇవ్వరాదని, నియమ నిబంధన ప్రకారం, ప్రభుత్వ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేసే విధంగా, తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. ప్రస్తుతం పట్టణంలో 1,00,603 మంది ఓటర్లు ఉన్నారని ఇప్పటి వరకు దాదాపు తొమ్మిది వేల వరకు ఓటర్ సర్వేను పూర్తి చేయడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు ఫారం-6 ద్వారా నూతన ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. ఈ ఓటరు సర్వే కార్యక్రమం ఈనెల 21వ తేదీ నుంచి ఆగస్టు 20వ తేదీ వరకు నిరంతర ప్రక్రియ గా జరుగుతుందని, ఓటర్లు తమ ఓటు యొక్క వివరాలను తెలుసుకొనే అవకాశం కూడా ఉందని తెలిపారు. సర్వేకు వచ్చే బిఎల్వో లకు ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కృత్యాధార పద్ధతిలో విద్యాబోధన చేయాలి

విశాలాంధ్ర-ఎన్‌పీ కుంట : విద్యార్థులకు కృత్యాధార పద్ధతిలో విద్య బోధన అందించాలని మండల విద్యాధికారి సుబ్బిరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండలంలోని గూటిబైలు, ధనియానిచెరువు, వెలిచలమల,తూర్పు నడింపల్లి, మొండెంవారిపల్లి, నంబుల పూలకుంట పాఠశాలల ఉపాధ్యాయులకు సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని పాఠశాలలో విద్యార్థులకు కృత్యాధార పద్ధతి లో బోధించాలని తెలిపారు.ఈ దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మించబడుతుందని,విద్యా భోధనలో ఉపాధ్యాయులు నిరంతరం నవ్య రీతుల్లో భోధన చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఉపా ధ్యాయుడు ఈ సమావేశంలో తమ అనుభవాలు పంచు కొని అనుమానాలు నివృత్తి చేసుకోవాలని చెప్పారు. సముదాయ చైర్మన్‌లు శిరీష, శాంతమ్మ, భోగాదిరెడ్డి,మురళీ క్రిష్ణ,గంగాధర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నరసింహ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్ : చిలమత్తూరు మండలం సోమగట్ట పంచాయతీలోని మధుగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బుధవారం స్వామివారికి హిందూపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక, వైసీపీ నాయకుడు గుడ్డంపల్లి వేణు రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని వైసీపీ నాయకులం దరూ కలిసికట్టుగా పనిచేయాలని హితువు పలికారు. రాబోయే ఎన్నికలలో నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగురు వేయాలని, టిడిపి కంచుకోట ను బద్దలు కొట్టాలని, అందుకుగాను నాయకులందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, మాజీ కన్వీనర్ సదాశివరెడ్డి, సానే రంగారెడ్డి, లక్ష్మీపతి రెడ్డి ,రవీంద్రారెడ్డి,భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,దివాకర్ రెడ్డి, ఆర్‌కె.రామకృష్ణారెడ్డి, హనుమంత్ రెడ్డి ,నాగరాజ్ స్వామి, షాకీర్, రంగప్ప,శేఖర్ రెడ్డి, చౌడప్ప, హరీష్ ,కంబాలపల్లి రంగారెడ్డి, శెట్టిపల్లి రవీంద్రారెడ్డి, సురేందర్ రెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి ,యుగంధర్ రెడ్డి,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు పంటల సాగు విధానంపై అవగాహన

విశాలాంధ్ర- గోరంట్ల : మండలపరిధిలోని మండలపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలోని మండలపల్లి గ్రామంలో పుట్టపర్తి ఏరువాక కేంద్రం కోర్డినేటర్ రామసుబ్బాయ్య,శాస్త్రవేత్త రవిప్రకాష్ క్షేత్ర స్థాయిలో వేరుశనగ పొలాలను సందర్శించి, రైతులు పంట సాగు విధివిధానాలను, ఏ కాలంలో ఏ పంట వేసుకోవచ్చు, తెగులు నివారణకు ఏఏ సమయంలో ఏ మందులు వాడుకోవాలి, అనే వాటి పై రైతులకు అవగాహన కల్పించారు. మాట్లాడుతూ... వేరుశనగలో వేరుకుళ్ళు తెగులు నివారణకు కాంటాఫ్ హైడ్రోక్లోరైడ్ లేదా హెక్సాకొనాజోల్‌ను పిచికారీ చేయాలని, ప్రస్తుతం రైతులు వేరుశనగకు ఎత్తుకోవడానికి సమయం అయిపోయిందని నిరుత్సాహంగా ఉన్నారని,వర్షాధార వేరుశనగను జులై 31వరకు విత్తుకోవచ్చని, వేరుశనగ విత్తనానికి ట్రైకొడర్మ విరిడితో విత్తన శుద్ధి చేసుకోవాలని,.అలాగే వర్షధార కందిని ఆగస్ట్ 31 వరకు విత్తుకోవచ్చు అని .అలాగే మొక్కజొన్న సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తూ మొక్కజొన్న నాటిన 25 నుండి 30 రోజులలో 50 కేజీలు,40 నుండి 45 రోజులకు 50 కేజీల యూరియా వేయాలని, .అలాగే 60 నుండి 65 రోజులకు 50 కేజీల యూరియా 25 కేజీల ఎంఓపి వేయాలని,మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు 0.3 గ్రాముల ఇమామ్ మెత్రిన్ బెంజోఏట్ పిచికారీ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హిందూపూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు అల్తాఫ్ అలీఖాన్,మండల వ్యవసాయాధికారి మునికృష్ణ,వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.